ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శనివారం 12 జూలై 2025



గోరింటాకు సంబరాలు



ఖనిలో గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు ⑧

మిల్లర్లకు వరం సీఎంఆర్ ధాన్యం

- రైస్‌మిల్లులకు వందలాది లారీల సరఫరా
- ధాన్యాన్ని బహిరంగంగా అమ్ముకుంటున్న మిల్లర్లు
- ప్రభుత్వానికి బియ్యం అప్పగించని వైనం ⑧

సుల్తానాబాద్ ధాన్యం కుంభకోణం

- రూ.18 కోట్ల 78 లక్షల ప్రభుత్వ ధాన్యం మాయం
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డీ ప్రభాకర్ రావు ⑥

దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు

- తహసీల్దార్ బషీరొద్దిన్



సుల్తానాబాద్: కొత్త రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అర్హులైన వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: కొత్త రేషన్ కార్డులు ఎలా పొందాలి?

తహసీల్దార్: రేషన్ కార్డులు లేని వారు లేదా ఇప్పటికే ఉన్న కార్డులో తమ పేర్లు లేని వారు తగిన ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలతో మీ సేవా కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవాలి. వాటిని పరిశీలించి కొత్త కార్డులను జారీ చేస్తాం. కొత్తగా వారి పేర్లు చేరుస్తాం. ఇది నిరంతర ప్రక్రియ.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎంత మంది దరఖాస్తు చేసుకున్నారు?

తహసీల్దార్: ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటి నుంచి ఇప్పటి వరకు 1,884 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీటిని పరిశీలించి 942 కార్డులను ప్రజలకు జారీ చేశాం. మరో 600 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా యి. వాటిని కూడా పరిశీలించి అర్హులైన వారికి కొత్తవి జారీ చేస్తాం.

ఆంధ్రజ్యోతి: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు ఎన్ని ఉన్నాయి?

తహసీల్దార్: కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధి పొందడానికి 95 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిలో 25 ఆమోదం తెలుపగా మరో 70 పరిశీలనలో ఉన్నాయి.

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం
- స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం



స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభు త్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది.

రిజర్వేషన్ల పెంపుతో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ

(మిగతా 8వ పేజీలో)

రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

కళ్యాణ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం గోదావరిఖని చౌరస్తాలో కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. బీసీ సెల్ నాయకులు పెండ్యాల మహేష్, గట్ల రమేష్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ భాగంలో విద్య, ఉపాధి, రాజకీయ, వ్యాపార రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొందన్నారు. లక్షలాది బీసీల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. 42శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. నాయకులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ఎండీ ముస్తాఫా, దీటి బాలరాజు, బొమ్మక రాజేష్, పాతిపెల్లి ఎల్లయ్య, బాల రాజ్‌కుమార్, నాయిని ఓదెలు, గడ్డం శ్రీనివాస్, కొప్పుల శంకర్, దూళికట్ట సతీష్, నజీమోద్దీన్, కౌటం సతీష్, పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పీహెచ్‌సీల్లో ప్రపంచ జనాభా దినోత్సవం

ముత్తారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రజల్లో జనాభా పెరుగుదల, కుటుంబ నియంత్రణ, మహిళల ఆరోగ్యం, శిశుసంరక్షణపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి అవగాహన ర్యాలీలు, పోస్టర్ ప్రదర్శనలు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి అమరేందర్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ర్యాలీ తీశారు. అనంతరం పలువురికి అవగాహన కల్పించారు. వైద్యులు శ్రీనివాస్, మహేందర్, శ్రీచందన, సీహెచ్‌ఓ సరస్వతి, పీహెచ్‌ఎస్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్లు నీరజ, ఏఎన్‌ఎం సరోజన, ఆశాలు పాల్గొన్నారు.



ముత్తారంలో ర్యాలీ తీస్తున్న వైద్య సిబ్బంది

పర్యావరణ సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

పెద్దపల్లి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి) పర్యావరణ సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శుక్రవారం ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిసరాల పచ్చదనం పెంచే దిశగా కృషి చేయాలని, ప్రతీ ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రజలు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎత్తైనమొక్కలు నాటాలని, వాటికి ట్రీగార్డ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను కాపాడటం బాధ్యతగా ప్రజలు ముందుకు రావాలని, అప్పుడే గ్రీనరీ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం నాటుతున్న 550 మొక్కలు ఎదిగేలా చూడాలన్నారు. ఐటీఐలో వాకర్స్ కోసం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను కోరారు. 10 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య, ఆర్డీవో రంగారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య, పాల్గొన్నారు.



మొక్కలకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ శ్రీహర్ష

వానరవనం.. ఆక్రమణల పర్వం

- రెండెకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ

ఓదెల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మడక గ్రామంలోని వానరవనం ఆక్రమణలకు గురవుతోంది. కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పర్యటించి శభాష్ అనిపించుకున్న వానర వనం క్రమంగా మాయమవుతోంది. మడక గుట్టలో ఉన్న వానరవనంలో ప్రస్తుతం రెండెకరాల వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. గుట్టల సమీపంలో ఉన్న 492 సర్వే నెంబర్ లో 31.22 ఎకరాల ప్రభుత్వ భూమి మూడు గుట్టలను కలుపుకొని విస్తరించి ఉంది. ఇందులో ఐదేళ్ల క్రితం వానరవనం ఏర్పాటులో భాగంగా జామ, ఉసిరిక, అల్లనేరేడు పండ్ల మొక్కలు, మునగ మొక్కలను నాటారు. ఏపుగా పెరగడంతో ఇందులో నెమళ్ళు, కోతులు, పక్షులకు నిలయంగా మారింది. భూమి సారవంతంగా మారడంతో మడకకు చెందిన కొందరు వ్యక్తుల కన్ను పడింది. మూడు రోజుల నుంచి రాత్రి వేళలో ఎక్స్‌కావేటర్, బ్లేడ్ ట్రాక్టర్లతో వానర వనంలోని పండ్ల మొక్కలు, ఆయుర్వేద మొక్కలను ధ్వంసం చేసి సాగుకు అనుకూలంగా రెండెకరాల వరకు మడికట్లు నిర్మించారు. గుట్ట చుట్టూ కింది భాగంలో 20 ఎకరాల వరకు ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసి ముందుగా ఒక మడికట్టు నిర్మాణంతో ఆక్రమాన్ని మొదలుపెట్టారు. ఇంతకు ముందు కూడా ఆక్రమణకు గురైన పక్కనే రెండు ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని ఇదే గ్రామానికి చెంది న మరొకరు ఆక్రమించి వరిసాగు చేశారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. ఇదే అదనుగా భావించిన కొందరు గుట్ట చుట్టూరా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రస్తుతం వానరవనంలోని భూమిని చదును చేసి ఆక్రమణకు తెర లేపారు.



మడకగుట్ట వద్ద చదును చేసి అక్రమించిన ప్రభుత్వ భూమి

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

కమాన్ పూర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించివద్దని, ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శుక్రవారం సిద్దిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం పారిశుద్య పనులను తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓలు, అన్ని గ్రామపంచాయతీల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్య చర్యలు చేపట్టాలన్నారు. ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ, సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్త వేర్వేరు చేసి వేయాలన్నారు. వైకుంఠధామం, నర్సరీని సందర్శించి మొక్కలను అనుకూలమైన ప్రదేశాల్లో నాటించాలని ఆదేశించారు. మంచినీటి ట్యాంకును శుభ్రపరిచాలని, వార్డుల్లో ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ఎంపీడీఓ లలిత, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



పరిసరాలను పరిశీలిస్తున్న డీపీవో బుచ్చయ్య

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



అకాడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో, ఎంఈవో

సుల్తానాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఫండమెంటల్ లిటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ఉపాధ్యాయులకు సూచించారు. గర్రెపల్లి జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని డీఈవో మాధవి శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులందరికీ తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం వంటివి సులభంగా వచ్చే విధంగా శ్రద్ధ వహించాలన్నారు. వారికి చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని పలు రకాల సూచనలు అందించారు. నాస్ - 2024 సర్వే ఫలితాలలో రాష్ట్రంలో జిల్లా అత్యుత్తమ స్థాయిలో నిలిచిందని అన్నారు. మూడవ తరగతి ఫలితాలలో ద్వితీయ, ఆరవ తరగతిలో ప్రథమ, తొమ్మిదవ తరగతిలో తృతీయ స్థానంలో సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఎఫ్ఎల్ఎన్ ఆకాడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య,కాంప్లెక్స్ హెచ్ఎం దివాకర్, రత్నాకర్ రెడ్డి, కవిత, ఎమ్మార్పీలు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు



విలేకరులతో మాట్లాడుతున్న పుట్ట మధు

మంథని, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మంథని నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకొని పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మండిపడ్డారు. రామగిరి మండలం నాగెపల్లికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను పోలీసులు ఆరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చిన అనంతరం శుక్రవారం బెయిల్ పై బయటికి రాగా ఆయనతో కలిసి కోర్టులో పుట్ట మధు విలేకరులతో మాట్లాడారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సోదరుడి మెప్పు కోసమే పోలీసులు పని చేస్తున్నారని, ఇందు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన జక్కు శ్రావణ్, జువ్వాజి తిరుపతితో పాటు తాజాగా పూదరి సత్యనారాయణలపై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టుకు పంపారన్నారు. పోలీసుల తీరు మారకుండా పోలీస్ స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల బోర్డులు పెడుతామని హెచ్చరించారు. పూదరి సత్యనారాయణ అరెస్టు విషయంలో మంథనిసీఐ, రామగిరి ఎస్ఐ, పెద్దపల్లి ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శించారని దీనిపై ఏసీపీ విచారణ జరిపి వారిని సస్పెండ్ చేయాలన్నారు. మాచీడి రాజుగౌడ్, పూదరి సత్యనారాయణగౌడ్, జక్కు రాకేష్, ఏగోళపు శంకర్‌గౌడ్, కనవేన శ్రీనివాస్, గొబ్బూరి వంశీ, పుప్పాల తిరుపతి, శంకేశి రవీందర్‌లు పాల్గొన్నారు.

నవోదయ - సైనిక్ కోచింగ్
టానిక్ ట్యుటోరియల్స్
కృష్ణానగర్ రోడ్ నెం.7, జగిత్యాల.
ప్రీ స్క్రీనింగ్ టెస్ట్ తేది: 13-07-2025
ఉదయం 11-00 గంటలకు
హాస్టల్ వసతి కలదు
Fee Concession - మెరిట్ స్కాలర్‌షిప్ కలదు.
సెల్: 96666 00990

వాహనముల వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

S.NO	VEHICLENO	CUSTOMER NAME	DISCRIPTION	MODEL
1	AP15AZ-6546	SATHISH KUMAR PENDYALA	TAFE-241	2011
Venue : Shriram Automall, Sitharampally (V), Mancherial (Mdl&Dist).				
2	TS22B6918	DYADHRA ROHITH	JOHNDHREE5310	2018
Venue : Shriram Automall, Alugunoor, Hyd Road, Karimnagar (Mdl&Dist).				

గమనిక: ప్రకటన తేది నుండి బండ్లు అమ్ముడు అయ్యేవరకు వర్తించును.

SHRIRAM FINANCE LIMITED
H.No. 2-84/2,3 1st Floor, Beside Kapil Chit Funds,
Kataram Road, Suraiahpally, Manthani-505184.
Ph : 08729 - 295295, 99590 68882

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను జూలై 23, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్చు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220062002241	[illegible]
శాఖ పేరు: [illegible]	
069562012153	[illegible]
శాఖ పేరు: భువనగిరి	
380162001182	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092062014524	[illegible]
092062015982	[illegible]
శాఖ పేరు: గోదావరిఖని	
068262009692	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
736262000362	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - చాంద్రాయణగుట్ట	
752662000815	[illegible]
752662000820	[illegible]
752662000984	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్	
180462009121	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
463362000144	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
477962000154	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
236662003202	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
466262000077	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ రాజేంద్రనగర్ II	
499962000078	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ [illegible]	
721362000865	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
111762002202	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-బంజారాహిల్స్ 14	
236562002462	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024362012473	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024462008030	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
006962011923	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
386762001382	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024562009203	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
111262003576	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
007562021386	[illegible]
శాఖ పేరు: [illegible]	
286362001294	[illegible]
శాఖ పేరు: [illegible], ఆంధ్రప్రదేశ్	
351462009862	[illegible]
శాఖ పేరు: [illegible]	
280862009015	[illegible]
280862009611	[illegible]
280862009634	[illegible]
శాఖ పేరు: [illegible]	
043862007186	[illegible]
శాఖ పేరు: [illegible]	
222062001144	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
750162003986	[illegible]
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
322262003047	[illegible]
శాఖ పేరు: మెదక్	
069062009832	[illegible]
శాఖ పేరు: [illegible]-ఆంధ్రప్రదేశ్	
204562006468	[illegible]
204562006409	[illegible]
204562006464	[illegible]
శాఖ పేరు: [illegible]	
223262002416	[illegible]
శాఖ పేరు: పెద్దపల్లి	
068362013176	[illegible]
068362016703	[illegible]
068362020964	[illegible]
శాఖ పేరు: [illegible]	
131662003803	[illegible]
శాఖ పేరు: [illegible]	
069162014676	[illegible]
069162020617	[illegible]
069162023454	[illegible]
శాఖ పేరు: [illegible]	
221162001687	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262008462	[illegible]
శాఖ పేరు: [illegible]	
221262001443	[illegible]
221262001447	[illegible]
శాఖ పేరు: [illegible]	
221362001416	[illegible]
శాఖ పేరు: [illegible]	
083662016631	[illegible]
శాఖ పేరు: [illegible]	
179762006079	[illegible]

తేది:12.07.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ,వరంగల్, జనగాం,హనుమకొండ, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, భద్రాద్రి (కొత్తగూడెం), కరీంనగర్, జగిత్యాల్,జోగులాంబ,(గద్వాల్) మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నిజామాబాద్,మహబూబాబాద్, నిర్మల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట,సూర్యాపేట, యాదాద్రి, భువనగిరి
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME
I, TARA DODIYA (Old Name), H.No 2-2-115, Boiwada, Karimnagar, 505001. Have changed my name as TARA JAJU DODIYA (New Name) W/o. Santhosh Kumar Dodiya for all purposes,
AJK-16995

CHANGE OF NAME
I, MANGI SARIKA, W/O GONE MOHAN, R/O, H.NO:1-4-157/3/6/2, DESAI NAGAR, KORATLA, JAGITYAL. HAVE CHANGED MY NAME AS " GONE SARIKA "
AJK-16993

కావలెను
★ కరీంనగర్ జిల్లా డ్రీమ్ ఫైటర్స్ ట్రస్ట్ వారి మేథో వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో బోధించుటకు స్పెషల్ టీచర్స్ కావలెను. అర్హత: డిగ్రీతో పాటు స్పెషల్ B.E.D(MR), RCI సర్టిఫికెట్ లేదా ఇంటర్‌తో పాటు స్పెషల్ D.E.D(MR), RCI సర్టిఫికెట్ తప్పనిసరి మరియు ఒక డ్యాన్స్ టీచర్ & ఆయా కావలెను. అర్హత: డ్యాన్స్‌లో డిప్లమా చేసి ఉండవలెను. సంప్రదించగలరు: నాంపల్లి సతీష్, సెల్: 7093865138
AJK-238200

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్: 9703618691, 99854 10640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్: 99854 11262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

● యువకుడికి తీవ్ర గాయాలు



బస్సు కింద ఉన్న బైక్

మానకొండూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌లోని సినిమా టాకీస్ ప్రాంతంలో శుక్రవారం మోటార్‌సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిలిస్టుకు తీవ్రగాయాలు అయ్యాయి. కరీంనగర్ ఒకటవ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎస్02యు సి 6009) కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళుతోంది. ముప్పిరితోట గ్రామానికి చెందిన అనిల్ మానకొండూర్‌లోని బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. వాటర్ ప్లాంట్ నుంచి తాగునీరు తీసుకవచ్చేందుకు బుల్లెట్‌పై వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో అనిల్‌కు తీవ్రగాయాలు కాగా108లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురి అయిన రెండువాహనాలను స్థానిక పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు శిక్ష

వేములవాడ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి పట్టుబడిన 50 మందికి న్యాయస్థానం జైలుశిక్ష విధించినట్లు వేములవాడ పట్టణసీఐ వీర్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత 14రోజుల వ్యవధిలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈసందర్భంగా మద్యం సేవించి పట్టుబడిన వారిని శుక్రవారం మేజిస్ట్రేట్ ప్రవీణ్ ఎదుట హాజరుపరచగా, 50మందికి జరిమానాతో కూడిన జైలుశిక్ష, 24 మందికి జరిమానా విధించారని తెలిపారు. మద్యం సేవించి లారీని ర్యాష్‌గా నడిపించిన డ్రైవర్‌కు 20 రోజుల జైలుశిక్ష విధించడంతోపాటు పది వేల రూపాయల జరిమానా విధించారని వెల్లడించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లూరు, కొండపాక గ్రామాల మానేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ దామెర నర్సయ్య, ఇసుక తరలిస్తున్న సొల్లల సమ్మయ్యపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

కరీంనగర్ క్రైం: అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను నగునూర్ శివారులో శుక్రవారం పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ నగునూర్‌కు చెందిన బత్తుల వీరయ్యపై కేసు నమోదు చేశామని తెలిపారు.

చెరువులకు మరమ్మతు చేయాలి

శంకరపట్నం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిపడిన కేశవపట్నం పెద్దచెరువు, కల్వల ప్రాజెక్టును సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గీట్ల ముకుంద రెడ్డి, మండలకార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వల ప్రాజెక్టుకు పడిన గండితో పాటు కేశవపట్నం పెద్ద చెరువు మత్తడికి పడిన గండిని వెంటనే మరమ్మతు చేయాలన్నారు. ప్రభుత్వం గండ్లను పూడ్చకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సత్యనారాయణ జోక్యం చేసుకొని పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాబా, చక్రపాణి, తిరుపతి, వెంకటేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

డిజీ లాకర్‌తో సర్టిఫికెట్లు భద్రం



ఎక్కడైనా, ఎప్పుడైనా వినియోగించుకునే అవకాశం

చొప్పదండి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రతిసారి, ప్రతిచోటుకు తమ సర్టిఫికెట్లను తీసుకువెళ్లే అవసరం లేకుండా డిజీలాకర్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా ఈ యాప్‌ను ప్రభుత్వం తీసుకురాగా అనేక రకాల సర్టిఫికెట్లను భద్రపర్చు కునేందుకు డిజీ లాకర్ యాప్ ఉపయోగపడుతుంది. హడావుడిలో సర్టిఫికెట్లు మర్చిపోయి చాలా మంది అనేక సందర్భాల్లో ఇబ్బందులు పడుతుంటారు. ఉద్యోగాలు, ఇతర పనులకు వెళ్లిన సమయంలో సర్టిఫికెట్లు మర్చిపోయి ఉద్యోగాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.

ఇటు వంటి పరిస్థితులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సురక్షిత డిజీలాకర్ యాప్‌ను అభివృద్ధిపరిచింది. డిజీ లాకర్‌లో అన్ని ప్రభుత్వశాఖల పత్రాలను నమోదు చేసుకోవచ్చు. పాస్‌పోర్టు దరఖాస్తులకు డీజీలాకర్‌లోని పత్రాల వినియోగానికి అధికారులు అనుమతి ఇస్తున్నారు. ఇందుకోసం సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ల సంఖ్యను నమోదు చేస్తే తెరపై సర్టిఫికెట్లు కనిపిస్తాయి. ఒకవేళ రిజిస్ట్రేషన్ సంఖ్య అనుసంధానం కాకపోతే స్కాన్ చేసి లాకర్‌లో భద్రపర్చుకోవచ్చు. డిజీ లాకర్ 1జీబీ స్టోరేజీ కలిగి ఉంటుంది. సర్టిఫికెట్ల సమర్పణకు యూఆర్‌ఎల్ లింకు పంపించడాన్ని కొన్ని ప్రైవేట్ సంస్థలు అనుమతిస్తున్నాయి.

డిజీలాకర్ ఉపయోగాలు...

డిజిటల్ ఇండియాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ యాప్‌లో వన్ జీబీ వరకు సామర్థ్యం ఉంటుంది. సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేసి నిల్వ చేసుకోవచ్చు. ఎక్కడైనా మీ పత్రాలను సమర్పించాల్సి వచ్చినప్పుడు పత్రాలకు సంబంధించిన యూఆర్‌ఎల్ లింకును ఇతరులకు పంపితే సరిపోతుంది. దీనిని సులభంగా, సరక్షితంగా ఉపయోగించుకోవచ్చు. డిజీ లాకర్‌లో సేవ్ చేసిన సర్టిఫికెట్లు కాగితం రూపంలో ఉండవు. యాప్‌లో ఉన్న సర్టిఫికెట్లను వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చు. నకిలీ పత్రాలను సమర్పించే అవకాశాలను ఇది తగ్గిస్తుంది.

యాప్ డౌన్‌లోడ్ ఇలా...

మొబైల్ ఫోన్‌లోని ప్లేస్టోర్‌లోకి వెళ్లి డిజీలాకర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత పేరు, పుట్టిన తేదీ, ఈమెయిల్, ఫోన్ నెంబర్ నమోదు చేయాలి. వెంటనే సెల్‌ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీని నమోదు చేయగానే లాకర్ ఓపెన్ అవుతుంది. ఆ తర్వాత యాప్‌లో పాన్ కార్డు, ఆధార్ కార్డు, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్ల జాబితా కనిపిస్తాయి. అందులకు మనకు కావాల్సిన సర్టిఫికెట్ల వివరాల నమోదు చేయాలి.

లాకర్‌లో భద్రపర్చుకునే పత్రాలు...

డిజీ లాకర్‌లో అనేక రకాల ధ్రువీకరణ పత్రాలు భద్రపర్చుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్, ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ మెమోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, కులం, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు, రేషన్ కార్డు, బీమా పత్రాలు, ఓటరు కార్డులాంటి పత్రాలను భద్రపర్చుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు వంటి పత్రాలను దగ్గర ఉంచుకునే బదులు ఈ డిజీలాకర్ యాప్‌లో భద్రపర్చుకుంటే మనసమాచారం సురక్షితంగా ఉంటుంది.



మెట్‌పల్లిలో పిచ్చికుక్క దాడి

● తొమ్మిది మంది విద్యార్థులు, ఓ మహిళకు గాయాలు

మెట్‌పల్లిటౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మెట్‌పల్లిపట్టణంలోని 14వవార్డులోని బాలకిషన్ నగర్, బోయవాడ, దుబ్బవాడలో శుక్రవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. పట్టణంలోని ఓప్రైవేట్ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులతోపాటు ఓ మహిళపై పిచ్చికుక్క దాడిచేయడంతో విద్యార్థులు, మహిళకు గాయాలయ్యాయి. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తొమ్మిది మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు వ్యాన్ కోసం వేచి చూస్తుండగా వారితో పాటు ప్రశాంతి అనే మహిళపై పిచ్చి కుక్క ఒక్కసారిగా దాడి చేసింది. విద్యార్థులకు తొడ, మోకాలి, భాగంతో పాటు వివిధ శరీర భాగాల్లో గాయాలయ్యాయి. విద్యార్థులను, మహిళను ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కొంత కాలంగా పట్టణంలో కుక్కలు ప్రజలపై విచ్చవిడిగా దాడులు చేస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు దొనికెల నవీన్‌తో పాటు కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకుని చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ధర్మారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రచ్చపల్లి గ్రామానికిచెందిన ఈరమల్ల రాజేశం తన గేదెను శుక్రవారం సాయంత్రం మేతకోసం వదిలిపెట్టాడు. గేదె సబ్‌స్టేషన్‌లోకి వెల్లగా కరెంట్‌షాక్ తగిలి మరణించింది. విద్యుత్ సబ్‌స్టేషన్ చుట్టూ ప్రహరిలేదని, ఫెన్సింగ్ కూడా సరిగాలేక నిత్యంపశువులు అందులోకి వెళుతున్నాయని రైతు ఈరమల్ల రాజేశం తెలిపారు. రూ.80 వేల విలువ గల గేదె చనిపోతే సబ్‌స్టేషన్ ఏఈతో పాటు సిబ్బంది పట్టించుకోవడం లేదని, దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గేదెకు నష్టపరిహారం చెల్లించి తన కుటుంబానికి న్యాయం చేయాలని కొమురయ్య కోరారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

కమాన్‌పూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన యెల్లబోయిన కుమార్ మొబైల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దానిని ప్రత్యేక యాప్‌ద్వారా కొనుగొన్న ఎస్‌ఐ సదరు బాధితుడికి శుక్రవారం అందజేశారు. బాధితులు ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

మల్యాలలో..

మల్యాల: మండలంలోని రాజారం గ్రామానికి చెందిన బోదాసు కవిత అనే మహిళ ఈ నెల7న ద్విచక్రవాహనంపై జగిత్యాలకు వెలుతుండగా తనఫోన్ రహదారిపై పడిపోయింది. దీంతో ఆమెమల్యాలలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసిన ఎస్సై నరేశ్‌కుమార్ సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. దీంతో ట్రాక్‌చేసిన పోలీసులు సెల్‌ఫోన్ వెతికి పట్టుకున్నారు. శుక్రవారం ఎస్సై నరేశ్‌కుమార్ సెల్‌ఫోన్ కవితకు అందజేశారు.

సుల్తానాబాద్‌లో ధాన్యం కుంభకోణం

● రూ.18 కోట్ల 78 లక్షల ప్రభుత్వ ధాన్యం మాయం ● వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ ప్రభాకర్ రావు

సుల్తానాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సుల్తానా బాద్‌లో భారీ ధాన్యం కుంభకోణం బయటపడిందని, రూ.18కోట్ల78లక్షల విలువ గల ప్రభుత్వ ధాన్యం మాయమైందని రాష్ట్ర సివిల్ సప్లయిస్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్‌రావు అన్నారు. సుల్తానాబాద్‌లో గురువారం రాత్రి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఐదులారీల ధాన్యాన్ని పట్టుకున్నారు. ఈ కేసులో విచారణ జరిపిన రాష్ట్రస్థాయి అధికారులకు విస్తుబోయే విషయాలు వెలుగు చూశాయి. శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలను ఓఎస్‌డీ విలేకరులకు వెల్లడించారు. పట్టుబడిన లారీల డ్రైవర్లను విచారించగా ధాన్యం సౌభాగ్యలక్ష్మి రైస్‌మిల్లు నుంచి లోడింగ్ చేసుకున్నట్లు చెప్పారని తెలిపారు. తమబృందాలు సౌభాగ్యలక్ష్మీతోపాటు సాయి మహాలక్ష్మి రైస్‌మిల్లులో గురు, శుక్రవా రాల్లో తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ రెండు మిల్లులకు బండారి మారుతి, శారద ఓనరుగా ఉన్నాయని, ఇటీవలే సంతోష్ రెడ్డి అనే మరోవ్యక్తి వీటిని నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. సాయి మహాలక్ష్మి మిల్లుకు ప్రభుత్వం 2023-24 రబీపంటకు సంబంధించి 80వేల966 క్వింటాళ్ల ధాన్యం ఇచ్చింది. ఇందుకు వారు 35వేల క్వింటాళ్ల బియ్యంను తిరిగి ప్రభుత్వంకు అప్పగించాలి. కానీ 10వేల 84క్వింటాళ్ల మాత్రమే ఇచ్చారు. 64,922క్వింటాళ్ల ధాన్యం ఆ మిల్లులో నిలువ ఉండాలి.



మిల్లులో నిలువలు పరిశీలిస్తున్న డీఎస్‌వో శ్రీనాథ్

తనిఖీలలో కేవలం 3,266క్వింటాళ్ల మాత్రమే ఉన్నాయి. 61,053క్వింటాళ్ల ధాన్యం మాయం అయినట్లు గుర్తించామని ఓఎస్డీ ప్రభాకర్‌రావు తెలిపారు. అలాగే సౌభాగ్యలక్ష్మి మిల్లుకు ప్రభుత్వం సీఎంఆర్ కింద 2023-24రబీలో 31,160 క్వింటాళ్ల ధాన్యం ఇచ్చిందని ఇందుకుగా ఈ మిల్లు వారు తిరిగి ప్రభుత్వానికి 21,190క్వింటాళ్ల బియ్యంను పంపాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 5,151క్వింటాళ్ల బియ్యం మాత్రమే పంపారని, ఇంకా మిల్లులో 23,500క్వింటాళ్ల ధాన్యం నిలువఉండాల్సి ఉండగా అందులో 10,880క్వింటాళ్ల మాయమైనట్లు గుర్తించామని ఓఎస్‌డీ వివరించారు.

● 72,533 క్వింటాళ్ల ధాన్యం అక్రమ తరలింపు

సాయిమహాలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్లుల నుంచి 72,533వేల క్వింటాళ్ల ధాన్యం ఇతర ప్రాంతాల మిల్లులకు తరలిపోయినట్లు విచార ణలో మిల్లు సిబ్బంది ద్వారా తేల్చామని అధికా రులు తెలిపారు. దీని విలువ 18 కోట్ల 78 లక్షలు ఉంటుందని ఓఎస్‌డీ ప్రభాకర్ రావు తెలిపారు. పది రోజుల్లో ఈ రెండు మిల్లుల నుంచి 3 వేల క్వింటాళ్ల చొప్పదండిలోని శ్వేత ఇండస్ట్రీస్‌కు, మరో 16,560 క్వింటాళ్ల కరీంనగర్ జిల్లాలోని రఘురామ రమేష్ రైస్‌మిల్లుకు, 1500 క్వింటాళ్ల శంకరపట్నం మండలం తాడికల్ రాజరాజేశ్వర మిల్లుకు, హన్‌మాన్, రాజరాజేశ్వర మిల్లులకు చేర్చారని వివరించారు. కాగా సుల్తానాబాద్‌లో గురు వారం రాత్రి పట్టుబడ్డ ఐదు లారీలలో రెండు లారీల ధాన్యం చొప్పదండిలోని శ్వేత ఇండస్ట్రీస్‌కు, మరో మూడు లారీల ధాన్యంను జమ్మికుంట ప్రాంతంలోని మిల్లుకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పట్టుబడిన ధాన్యం విలువ రూ.35 లక్షలు ఉంటుం దని ఓఎస్‌డీ ప్రభాకర్ రావు తెలిపారు. ఉన్నతాధి కారులకు నివేదికలు పంపామన్నారు. తనిఖీలలో పలు రాష్ట్ర విభాగాల అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పైనుంచి దూకి యువకుడి ఆత్మహత్య

● ముగ్గురు స్నేహితులే కారణమని తల్లి ఫిర్యాదు



రవీందర్(ఫైల్)

కరీంనగర్ క్రైం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సమీపంలోని మానేరుబ్రిడ్జి పైనుంచి దూకి కోతిరాంపూర్‌కు చెందిన లకావత్ రవీందర్ (20) శుక్రవారంమధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నాడు. రవీందర్ కరీంనగర్‌లోని కట్టరాంపూర్‌లోని అమృతవాటర్‌ప్లాంట్‌లో రెండేళ్లుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 8గంటలకు ఇంటినుంచి బయల్దేరిన రవీందర్ వాటర్‌ప్లాంట్‌లో క్యాన్‌లను ఆటోలో వేసుకొని పంపిణీ చేసేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం 2గంటలప్రాంతంలో ఆటోను మానేరు బ్రిడ్జిపైన నిలిపి ఒక్కసారిగా కిందకు దూకాడని స్థానికులు తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియరాలేదు. రవీందర్‌ది హుస్నాబాద్ మండలం మీర్జాపూర్‌లోని బల్లూనాయక్ తండా స్వగ్రామం. తల్లిదండ్రులు 20ఏళ్లుగా కరీంనగర్‌లో కూలీపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. తన కొడుకుది ఆత్మహత్యగా భావించడంలేదని, అతడిమరణానికి ముగ్గురుస్నేహితులు ప్రవీణ్, అభిరామ్, సాయితేజ కారణమని, వారి మూలంగానే రవీందర్ చనిపోయాడని తల్లి లకావత్ విజయ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ ఎస్సై రాజన్న తెలిపారు.

చికిత్స పొందుతూ అంగన్‌వాడీ టీచర్ మృతి



స్వరూప(ఫైల్)

వీర్నపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): లిఫ్ట్ అడగటమే శాపమై ద్విచక్రవాహనం నుంచి కింద పడి తలకు బలమైన గాయంతో చికిత్సపొందుతూ అంగన్వాడీ టీచర్ శుక్రవారం మృతిచెందింది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 7న వీర్నపల్లి మండలం మద్దిమల్ల తండా గ్రామంలో అంగన్వాడీ టీచర్ మారోజు స్వరూప(52) విధులు ముగించుకొని వెళుతుండగా వాహనదారుడిని లిఫ్ట్ అడిగితే దురుద్దేశంతో వికృత చేష్టలు చేసి బైక్ నుంచి పడగొట్టగా గాయాలపాలైన విషయం తెలిసిందే. దీంతో మెదడులో రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెకు ఆపరే షన్‌చేసి వైద్యులు చికిత్సఅందించారు. నాలుగురోజులుగా ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె మృత్యువుతో పోరాడి శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచింది. జిల్లాకలెక్టర్ ప్రభుత్వం తరఫున మెరుగైనవైద్యం అందించాలని అధికారులను ఆదేశించి వైద్యం అందించినా ప్రాణాలు దక్కలేదని కుటుంబసభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. అంగన్వాడీ టీచర్ మృతితో స్వగ్రామం, తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమెభర్త తిరుపతి ఆరేళ్లక్రితం క్యాన్సర్‌తో మృతిచెందాడు. అంత్యక్రియలకు ఎల్లారెడ్డిపేట మండల అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు. నిరుపేద అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకొని అండగా నిలువాలని వీర్నపల్లి, గొల్లపల్లి అంగన్వాడీ సెక్టార్ యూనియన్ అధ్యక్షురాలు జ్యోతి, మల్లీశ్వరి, వాణి, గ్రామస్థులు కోరారు. టీచర్ మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్లాఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి కూతుర్లు దివ్య, భవ్య, కుమారుడు విష్ణుసాగర్ ఉన్నారు.

వ్యవసాయ బావిలో పడి రైతు మృతి

శంకరపట్నం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఓరైతు వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలప్రకారం.. లింగాపూర్‌గ్రామానికి చెందిన అంతం బాపురెడ్డి (51) వ్యవసాయపనులు నిమిత్తం పొలంవద్దకు వెళ్లాడు. బావి సమీపంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. ఈ ఘటనలో బాపురెడ్డి తలకు బలమైన గాయాలు కావడంతో నీటిలో మునిగి మృతిచెందాడు. మృతుడు బాపురెడ్డి కుమారుడు అంతం సాయినాథరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

సైకిల్ పైనుంచి పడి రైతు మృతి

ఓదెల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంపుల గ్రామంలో శుక్రవారం 10వవార్డు మాజీ సభ్యుడు దాసరి మురళి(50)అనే రైతు సైకిల్ పైనుంచి పడి మృతి చెందాడు. గుంపులకు చెందిన మురళి వ్యవసాయ బావి వద్దకు విద్యుత్‌మోటార్‌ను తీసుకెళ్లి తిరిగి సైకిల్‌పై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనున్న కాలువలో తలకిందులుగా పడ్డాడు. దీంతో నీటిలో ఊపిరాడక అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య మాధవి, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దీకొండ రమేష్ తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

తంగళ్లపల్లి, జులై 11 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రైతు ఆనవేని దేవయ్య(55) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. స్థానికులు, బంధువులు కథనం ప్రకారం.. దేవయ్య ఈ నెల 6న పశువులను మేపేందుకు గ్రామ శివారు ప్రాంతానికి వెళ్లాడు. చీకటి పడుతునా ఇంటికి చేరుకోకపోవడంతో పాటు ఫోన్ చేసినా సమాధానం రాకపోవడంతో కుటుంబ సభ్యులు గుర్తై గ్రామ శివారులో వెతకగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే ఆసుపత్రికి తరలించడంతో గుండెపోటుకు గురయ్యాడని గుర్తించి చికిత్స చేశారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒకకుమార్తె ఉన్నారు. కుమార్తె పెళ్లి కోసం చేసిన అప్పులతో దేవయ్య కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నాడు.

నలుగురు పేకాటరాయుళ్ల పట్టివేత

జగిత్యాల క్రైం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని చిన్న కెనాల్ సమీపంలోని బహిరంగ ప్రదేశంలో పేకాట నలుగురు వ్యక్తులను పట్టణ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. వీరి వద్ద 1,250 రూపాయల నగదును పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ కరుణాకర్ పేర్కొన్నారు.

జగిత్యాల జిల్లాలో నవోదయ విద్యాలయం

● 40 మంది విద్యార్థులతో ప్రారంభం

● ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల

చొప్పదండి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మరో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాకు కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన నవోదయ విద్యాలయంలో ఈ విద్యాసంవత్సరం నుంచి 6వతరగతిలో ప్రవేశానికి శ్రీకారంచుట్టారు. జగిత్యాల జిల్లాకు చెందిన 40మంది విద్యార్థులతో విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. ఈ మేరకు 40 మంది విద్యార్థుల జాబితాను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసింది. కేటగిరి, మెరిట్ ఆధారంగా విద్యార్థుల జాబితాను విడుదల చేసినట్లు, ఎంపికైన విద్యార్థులు ఈనెల 14న ఆధార్‌కార్డు, హాల్ టికెట్ జిరాక్స్ పత్రాలతో చొప్పదండిలోని విద్యాలయంలో హాజరుకావాలని ప్రిన్సిపాల్ మంగతాయారు తెలిపారు. నూతన విద్యాలయంలో సీటు సాధించిన విద్యార్థులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ మంగతాతాయారు అభినందలు తెలిపారు.

● **విద్యాలయానికి ఎంపికైన విద్యార్థుల హాల్ టికెట్ నంబర్లు:** 3590066, 3590160, 3590645, 3593160, 3589856, 3592729, 3592749, 3589894, 3592748, 3592875, 3589860, 3590114, 3590572, 3590755, 3590800, 3592242, 3592245, 3592289, 3592680, 3592986, 3593145, 3593163, 3593200, 3589788, 3589844, 3589971, 3590146, 3590232, 3590404, 3590499, 3592935, 3590015, 3590046, 3590230, 3590462, 3592230, 3592296, 3590293, 3592980, 3593004.

బెల్టుషాపులపై నిఘా కరువు

● టార్గెట్లు పెట్టి మద్యం అమ్మిస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు

● మండలంలో 26 గ్రామాలకు 200 బెల్టుషాపులు

● సిండికేటుగా మారిన వైన్స్ యాజమానులు



చల్లూరులో బార్‌ను తలపిస్తున్న పర్మిట్ రూం

వీణవంక, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో మంచినీరు దొరకని గ్రామాలున్నాయి కానీ మద్యం దొరకని గ్రామాలు లేకుండా పోయాయి. రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపులు లేకుండా చేస్తామని చెప్పినా ఆచరణలో మాత్రం విరుద్ధంగా ఉంది. మండలంలో 26గ్రామాలుంటే దాదాపు 200కు పైగా బెల్టుషాప్‌లు ఎక్సైజ్‌శాఖ కనుసన్నుల్లో నడుపుతున్నారు. వైన్స్‌లలో దొరకాని పలు బ్రాండ్లు బెల్టుషాప్‌లలో దొరుకుతున్నాయి. బెల్టుషాప్‌లలో 40రూపాయలు అదనంగా వెచ్చించి తాగాల్సి వస్తోందని ప్రజలు మండి పడుతున్నారు. మండలంలోని నాలుగు వైన్స్‌ల యాజమానులు సిండి కేటుగా మారి వినియోగదారులు ఎక్కువగాతాగే బ్రాండ్లు దొరకకుండా బెల్టుషాపులకు ఐదు రుపాయలు ఎక్కువగా అమ్ముతూ సొమ్ము చేసుకొంటున్నారు.

మందు బాబుల జేబుకు చిల్లులు పడేలా చేస్తున్నారు. బెల్టుషాప్ యాజమానులకు ఎక్సైజ్ శాఖ అధికారులు నెలవారీ టార్గెట్స్ పెట్టి అమ్మిస్తున్నారు. దీంతో ఇదే అదునుగా బెల్టుషాప్ నిర్వాహకులు కల్తీమద్యం అమ్ముతున్నట్లు గ్రామాల్లో ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఎక్సైజ్‌శాఖ ప్రతినెల వైన్‌షాపుల నుంచి శాంపిల్ కలెక్ట్ చేయాల్సి ఉన్నా మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడం లేదు. దీంతో సుల్తానాబాద్, పెద్దపల్లి వంటి ప్రాంతాల నుంచి కల్తీమద్యం తెచ్చి విక్రయిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో బెల్టుషాపులను కట్టడిచేసి, కల్తీ మద్యం అమ్మకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినచర్యలు

● డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

చిగురుమామిడి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో, గ్రామాల్లో మత్తుపదార్థాలు అమ్మినా, వాడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయికృష్ణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పలు కిరాణా, పాన్‌షాపుల్లో, సూపర్‌మార్కెట్‌లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు మత్తుపదార్థాలు వాడి జీవితలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి, మత్తుపదార్థాలు ఉన్న సమాచారం పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.



మండల కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఎస్సై సాయికృష్ణ


ఆకాశంలో ఆకట్టుకుంటున్న మేఘాలు








వర్షం కురిసే ముందు మేఘాలు

మెరిసే ఓ మేఘమా..

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఆషాఢ మాసం.. ప్రకృతి అందాలను మోసుక వస్తుంది. ఈ కాలంలో వర్షాలే కాదు ఆకాశంలో మేఘాలూ కనువిందు చేస్తున్నాయి. సూర్యుడిని కమ్మేసే మేఘాలు చిరుజల్లులే కాదు కుంభవృష్టి కురిపిస్తామంటూ ఆకాశమంతా కమ్మేస్తున్నాయి. అప్పుడే అలక బూనుతూ వివిధ ఆకృతుల్లో విడిపోతున్నాయి. మేఘాలు ఎన్నెన్ని అందాలు ఒలకబోస్తున్నాయో వాటికి పేర్లు ఉన్నాయి. మేఘాలు వర్షించడంతో పాటు మనల్ని మురిపిస్తున్నాయి.

మేఘాలు పలు రకాలు

స్ట్రాటస్ క్లౌడ్స్ :

ఇవి బూడిద రంగులో ఆకాశమంతా కమ్మేసినట్లుగా ఉంటాయి. భూమి నుంచి ఒకటిన్నర కిలో మీటర్లపైనే ఉంటా యి. ఈ మేఘాలు వర్షించవు. అప్పుడప్పుడు వర్షాన్ని ఇస్తాయి. వీటిలోనే నింబో స్ట్రాటస్ క్లౌడ్స్ బూడిద రంగులో దిట్టంగా కనిపిస్తాయి.

సిర్రస్ క్లౌడ్స్ :

ఇవి పలుచగా వివిధ భాగాలుగా ఉండి పశ్చిమ నుంచి తూర్పు దిశకుపయనిస్తాయి. భూమికి ఎనిమిది కిలోమీటర్ల పైన ఉంటాయి. వీటి వల్ల భూ వాతావరణం నిర్మలంగా ఉంటుంది.

సిర్రో స్ట్రాటస్ క్లౌడ్స్ :

ఇవి ఉన్నప్పుడు సూర్యుడు చంద్రుడు కనిపిస్తారు. గుండ్రంగా చిన్న చిన్న భాగాలు ఉంటాయి.

క్యూమలస్ క్లౌడ్స్ :

ఇవి దూది పింజాల్లా ఉండి గాలిలో ఎగురుతుంటాయి. రకరకాల ఆకారాలు కనిపిస్తుంటాయి. కిలో మీటర్ నుంచి 55 కిలో మీటర్ల ఎత్తులో ఉంటాయి. ఇవి అందంగా కనిపిస్తాయి. వీటిలోనే ఉన్న క్యుములో నింబస్ మేఘాలు మెరుపులు పిడుగులతో కుంభవృష్టిని కురిపిస్తాయి.

అల్ట్రో స్టాటస్ క్లౌడ్స్ :

బూడిద, నీలం రంగులో ఉండి పాక్షికంగా అప్పు డప్పుడు పూర్తిగా ఆకాశాన్ని కప్పేస్తాయి. సూర్యుడు పలుచగా కనిపిస్తాడు. భూమికి మూడు కిలోమీటర్ల ఎత్తులో ఉండే ఈ మేఘాల్లో మరోరకం అల్టో క్యుమలస్ క్లౌడ్స్ ఇవి పొరలు పొరలుగా ముక్కలు ముక్కలుగా కనిపిస్తాయి. ఇవి ఎండాకాలంలో ఎక్కువగా చూడవచ్చు. ఇలా అకాశంలో కనిపించే అంద మైన మేఘాలను పేర్లతో కూడా పిలుస్తూ ఆనందించవచ్చు.

కరీంనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించండి

టీటీడీ బోర్డు చైర్మన్‌ను కోరిన బండి సంజయ్ కుమార్


టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో మాట్లాడుతున్న బండిసంజయ్‌కుమార్

కరీంనగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): కరీంనగర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం టీటీడీ చైర్మన్‌ను కలిసి మాట్లాడారు. కరీంనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో భూమి పూజ చేసిన వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. గతంలోనూ టీటీడీ చైర్మన్‌ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. భూమిపూజ చేశారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన ఆలయ నిర్మాణం చేపట్టాలన్నారు. దీంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట రామాలయం, చొప్పదండి నియోజకవర్గంలోని కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధులు లేక చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ చైర్మన్ నాయుడు త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బద్దిపోచమ్మకు ఆషాఢ బోనాలు

వైభవంగా ఆలయ ఉద్యోగుల బోనాల ఊరేగింపు


పోచమ్మ బోనాలతో ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు



వేములవాడ కల్చరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి వారి ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బద్ది పోచమ్మకు బోనాలను తీశారు. ముందుగా రాజన్న ఆలయంలో స్వామి వారికి అభిషేక పూజ, కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఉప్పుగడ్డ సమీపంలోని ఆలయ ఉద్యోగుల సంఘం భవనంలో మహిళ ఉద్యోగులు బోనాలు ఏర్పాటు చేయగా అర్చకులు పుణ్యావచనము, గ్రామదేవతలకు, శీతల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలతో డీజే, డప్పుచప్పుళ్ల మధ్య హిజ్రాలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కాగా ఆలయ ఉద్యోగులు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, ఉపాధ్యాక్షుడు గజ్వేల్లి రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఉద్యోగ సంఘం నాయకులు హర్మిందర్ సింగ్, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, రమేష్, ప్రవీణ్‌కుమార్, శివసాయి ఉన్నారు.

హాజరైన ప్రముఖులు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మకు బోనాలు నిర్వహిం చడంతో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్ లు హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ బోనాల ఊరేగింపునకు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు.

బండలింగాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ

మెట్‌పల్లి రూరల్: మండలంలోని బడలింగాపూర్ గ్రామంలో మహాలక్ష్మి బోనాల పండుగను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో కొత్త కుండా లను అలంకరించి బెల్లంతో పానకంతో బోనాలను తయారు చేశారు. బోనాలతో ఆలయం చుట్టు ప్రదిక్షణాలు చేసి అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా ఉద్యమిస్తాం

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి గెలిచిన కాంగ్రెస్‌పార్టీ హామీలను నెరవేర్చేదాకా ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని మానకొండూరు మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలోని గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల12న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన బైక్‌ర్యాలీని పోలీసుల సూచనల మేరకు ఆగస్టు 12కు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులతో కలిసి తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టర్‌ను ఆవిష్కరించి రోడ్డు సమస్యను పక్కదారి పట్టించారని విమర్శించారు. శనివారం నిర్వహించబోయే బైక్‌ర్యాలీని సీపీ ఆదేశాల మేరకు చట్టాన్ని గౌరవిస్తూ ర్యాలీని ఒక నెల రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలరోజుల్లో కంకర రోడ్డుపై తారు రోడ్డు వేయాలని లేనిపక్షంలో అన్ని అనుమతులను తీసుకొని ప్రజలతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జడ్పీటీసీలు మాడుగుల రవిందర్‌రెడ్డి, సిద్దం వేణు, తదితరులు పాల్గొన్నారు.

సెస్ రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో సెస్ రిటైర్డ్ ఉద్యోగులు

గణేశ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వారంతా ఏడు పదుల వయసు పైబడిన వారు. సెస్‌లో డీఈ, ఏఈ, లైన్ ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయ్యారు. అనంతరం కరీంనగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అందరూ ఒకసారి కలుసుకోవాలని అనుకున్నారు. శుక్రవారం కరీంనగర్ గోదాంగడ్డలోని వారాహి బంకెట్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 50 మంది వరకు హాజరై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు. డీఈ విజయ కుమార్, ఏఈలు రంగారెడ్డి, బద్రి సత్తయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణమంటేనే సురక్షితం

భగత్‌నగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ప్రయాణమంటేనే సురక్షితమైందని జిల్లా రవాణా అధికారి శ్రీకాంత్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం బస్‌స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరంలో కరీంనగర్ రీజియన్‌లో 11 డిపోలకు చెందిన 55 మందికి సురక్షిత డ్రైవింగ్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆర్టీసీలో సుశిక్షితులైన డ్రైవర్లు ఉంటారనే నమ్మకమని, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం సురక్షిత మైన డ్రైవింగ్‌పై కరపత్రాన్ని విడుదల చేశారు.రీజినల్ మేనేజర్ బి.రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్‌లు భూపతిరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

కేకేఎఫ్ఐ దక్షిణ భారత కమిటీ సభ్యుడిగా మహేందర్‌రావు



కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా దక్షిణ భారత కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా జిల్లాకు చెందిన యాచమనేని మహేందర్‌రావు ఎన్నికయ్యారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కమిటీని ఎన్నుకున్నారు. మహేందర్‌రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖో-ఖో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రావును తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జంగా రాఘవరెడ్డి, నాతి కృష్ణమూర్తి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ రిఫరీస్ బోర్డు చైర్మన్ సదానందం, కన్వీనర్ వి సూర్య ప్రకాశ్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు అభినందించారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

జగిత్యాల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి శుక్రవారం వరద నీరు కొనసాగుతోంది. డ్యామ్‌లోకి 4,309 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు 80.5 టీఎంసీల సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 20.318 టీఎంసీల నీరు నిల్వఉంది. మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 690 క్యూసెక్కుల నీటిని వదిలారు.

పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి



సభ్యత్వ నమోదు రశీదులను అందజేస్తున్న యూనియన్ నాయకులు

బీర్‌పూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి పెండింగ్‌లో ఉన్న డీఏలు ప్రకటించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఏకీ కృత సర్వీస్ రూల్స్ అమలుపరచాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. బదిలీలతో కూడిన పదోన్నతులు అన్ని కేడర్ల వారీగా ఇవ్వాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న స్కావెంజర్ జీతాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు పూర్ణచందర్, మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్ర శేఖర్, రమాదేవి, జిల్లా బాధ్యులు కిరణ్, మధుకర్, వంశీ పాల్గొన్నారు.

ఖని డిపో నుంచి శ్రీశైలం యాత్రకు ప్రత్యేక బస్సు

కళ్యాణ్‌నగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ఆర్‌టీసీ డిపో నుంచి శ్రీశైలం మల్లికార్జున స్వామి తీర్థయాత్రకు ఈ నెల 14న ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న సాయంత్రం 6గంటలకు గోదావరిఖని బస్టాండ్ నుంచి బయలు దేరి 15వ తేదీ ఉదయం శ్రీశైలం చేరుకుంటుందని, అనంతరం 5గంటలకు శ్రీశైలంలో బయలు దేరి ఉదయం అహోబిలం చేరుకుని నర్సింహాస్వామి, యాగంటి, ఉమా మహేశ్వరి దేవస్థానాలను దర్శించుకుని గోదావరిఖనికి 17వ తేదిన చేరుకుంటుందని చెప్పారు. సూపర్ లగ్జరీ సర్వీస్ బస్సును ఏర్పాటు చేసినట్టు, 3 రోజుల ప్యాకేజీకి గాను రూ.3,300చార్జిని నిర్ణయించినట్టు, పూర్తి వివరాలకు 7013504982, 7989847927నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కోరుట్ల ఆస్పత్రికి కాయకల్ప అవార్డు

కోరుట్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో అందజేసే కాయకల్ప అవార్డుకు కోరుట్ల ప్రభుత్వాసుపత్రి ఎంపికైంది. ఉత్తమ సేవలతో పాటు శుచీశుభ్రత ఉత్తమ ప్రమాణాలను పాటించే ఆస్పత్రులకు ఈ అవార్డును అందజేస్తుంటారు. శుచి శుభ్రతలో 2024-2025 సంవత్సరంలో కోరుట్ల ఏరియా ఆసుపత్రి 86.92 శాతం ప్రమాణాలు సాధించి 11వ స్థానంలో నిలించింది. ఆసుపత్రికి వచ్చే వారికి సరైయిన చికిత్సతో పాటు శుచి శుభ్రత పాటించడంలో ఆసుపత్రి గుర్తింపు పొంది అవార్డుకు ఎంపికైంది.

గ్రానైట్ పరిశ్రమపై ట్యాక్స్ తగ్గించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రానైట్ క్వారీ ఓనర్స్, కార్మికులు

సుభాష్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ పరిశ్రమపై ప్రభుత్వం విధించిన ట్యాక్స్‌ను తగ్గించాలని కరీంనగర్ జిల్లా గ్రానైట్ క్వారీ యజమానుల అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో సుమారు రెండు వేలమందితో నగరంలోని మంకమ్మ తోట నుంచి కలెక్టరేట్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 14, 16 జీవోలు భారంగా మారాయన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం ప్రస్తుతం ప్రతీ క్యూబిక్ మీటరుకు చెల్లిస్తున్న రూ. 1,435 కంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. కరోనా అనంతరం గ్రానైట్ పరిశ్రమ అచేతన స్థితికి చేరుకుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 350 వరకు గ్రానైట్ పరిశ్రమలు ఉండగా ప్రస్తుతం 60 మాత్రమే నడుస్తున్నాయన్నారు. ఇప్పటికే చైనాతో పాటు ఇతర దేశాలకు గ్రానైట్ ఎగుమతి తగ్గిందని, వీసాలు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. పరిశ్రమ కోలుకోవాలంటే రాయల్టీ ఎత్తివేయాలని, ప్రస్తుతం చెల్లిస్తున్న 40 శాతం సీనరేజీ ఫీజు ను తగ్గించాలని, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్‌ను 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. జీవో నంబరు 14, 16లను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సుధాకర్, తిరుపతిగౌడ్, వంశీకృష్ణ సతీష్‌రెడ్డి, కృష్ణ, జిత్తువ్యాస్, మల్లారెడ్డి, కన్నూరి సురేష్ పాల్గొన్నారు.

తెరపైకి ఆర్‌ఎఫ్‌సీఎల్ బకాయిలు

- రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సింది రూ.270కోట్లు
- స్టాంప్ డ్యూటీ, విద్యుత్ సబ్సిడీ, వ్యాట్ జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- జీఓఎం సమావేశంలోనూ చర్చకు నో...
- కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖ అసంతృప్తి...
- యూరియా సరఫరాపై ప్రభావం...



కోల్‌సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్)కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీల బకాయిలు ఇప్పుడు తెర మీదికి వచ్చాయి. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి అదనపు కోటా ఇవ్వాలంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖ ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి రాష్ట్రానికి ఇవ్వాల్సిన కోటాను పెంచకపోగా తగ్గించింది. దీని ప్రభావం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో యూరియా సరఫరా చేయడంపై తీవ్రంగా పడింది. అదనంగా యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నా ఆర్‌ఎఫ్‌సీఎల్ ససేమిరా అంటుంది.

ఈ పరిస్థితుల్లో ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు రావాల్సిన బకాయిలపై కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖ సీరియస్‌గా పరిగణిస్తుంది. రాష్ట్రం నుంచి రూ.270కోట్లు రాయితీలు రావాల్సి ఉంది. ఇందులో రూ.34కోట్లు స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, రూ.220కోట్లు వ్యాట్ జీఎస్‌టీ రీయింబర్స్‌మెంట్ రావాల్సి ఉంది. వీటితోపాటు రూ.16కోట్లు విద్యుత్ బిల్లులపై రాయితీ చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఐ పాస్‌లో పరిశ్రమలకు రాయితీలు ప్రకటించింది. రాష్ట్రంలో ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ సందర్భంలో ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచి ఐదేళ్ల పాటు యూనిట్‌కు రూ.1 విద్యుత్ బిల్లుల రాయితీ ప్రకటించారు. ప్రతి నెల ఆర్‌ఎఫ్‌సీఎల్ బిల్లులు చెల్లిస్తుంది. రాయితీ బకాయిలు రూ.16కోట్లు ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు రావాల్సి ఉంది.

అంతేకాకుండా ఎఫ్‌సీఐ నుంచి ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు భూములు బదలాయించిన సందర్భంలో రూ.34కోట్లు స్టాంప్ డ్యూటీ చెల్లించారు. ఈ బకాయిలు కూడా రావాల్సి ఉంది. మొత్తంగా సుమారు రూ.270కోట్లు ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు రావాలని యాజమాన్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వస్తుంది. జూన్‌లో గ్రూప్ ఆఫ్ మినిష్టర్స్ (జీఓఎం) సమావేశం జరిగినా ఈ రాయితీల అంశం చర్చించలేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర కేటాయింపుల నుంచి యూరియా సరఫరా చేయడంపై ఆర్‌ఎఫ్‌సీఎల్ ఆసక్తి కనబర్చడం లేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్‌ఎఫ్‌సీఎల్‌కు మధ్య దాగుడుమూతల వ్యవహారం సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తమ బకాయిల చెల్లింపులపై చొరవ చూపాలని ఆర్‌ఎఫ్‌సీఎల్ విజ్ఞప్తి చేస్తూ వస్తుంది.

స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

(5వ పేజీ తరువాయి)

రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా, 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించినప్పటికీ, 76 స్థానాల్లో, సర్పంచ్ స్థానాలను 70 కేటాయించినప్పటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు, ఎంపీటీసీ స్థానాలు 57, సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే, మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



సంబరాల్లో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

ఎలిగేడు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మహిళలు స్వశక్తి సంఘాల్లో చేరి ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా స్వశక్తి సంబరాల్లో భాగంగా నూతన సభ్యులకు బొట్టు పెట్టి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి సంబరాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘంలో ప్రతీ మహిళకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించిందన్నారు. బస్సుల కొనుగోలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సహకరిస్తుందన్నారు. ఈ నెల 18 వరకు ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏపీఎం సుధాకర్, సీసీలు ఆనంద్, మల్లేశం, జ్యోతి, వీఓఏలు, మండల సామాఖ్య అధ్యక్షురాలు రజిత పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ముత్తారం, ఖమ్మంపల్లి సబ్‌స్టేషన్ మరమ్మతు దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు 33కేవీ చెట్ల కొమ్మలు తొలగింపులో భాగంగా అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన

ముత్తారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అడవిశ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కేడీసీసీ బ్యాంకింగ్ సేవలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్యాంకు మేనేజర్ విష్ణుభక్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ దిలీప్, ఎఫ్ఎల్‌సీ మోహన్‌రావు పాల్గొన్నారు.

పొదుపు భవిష్యత్‌కు బంగారు బాట



విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఓదెల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పొదుపు భవిష్యత్‌కు బంగారు బాట వంటిదని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి అన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆర్థిక సంవత్సరంగా ప్రకటించడం, వ్యవసాయ సహకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందరావు జన్మదినం సందర్భంగా శుక్రవారం పొత్కపల్లి హైస్కూల్‌లో 130 మందికి నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ కుమార్ స్వామి, సీఈవో గోలిఅంజిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ప్రత్యూష, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

స్కిల్డ్ కేటగిరీగా ఎన్టీపీసీ డ్రైవర్లు

జ్యోతినగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీలో అద్దె వాహనాల యజమానులు, డ్రైవర్ల సంఘానికి(ఐఎన్‌టీయూసీ) అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (ఏఎల్‌సీ) సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చల్లో ఒప్పందం కుదిరింది. స్కిల్డ్ కేటగిరి కింద డ్రైవర్‌కు రోజువారి వేతనం పెరగడం తోపాటు మూల వేతనంలో 17.44 శాతం అలవెన్సులు, బోనస్(8.33 శాతం), బూట్లు, డ్రెస్సు కల్పించేందుకు అంగీకారం కుదిరింది. డ్రైవర్లు పీఎఫ్, ఈఎస్ఐ పరిధిలోకి వస్తారని తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా, జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, నాయకులు సాగర్, గౌస్, శ్రీనివాస్, మధు, సమ్మయ్య, అద్దె వాహనాల యజమానులు, ఎన్టీపీసీ అధికారులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ కార్యవర్గం

రామగిరి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని సెంటినరీకాలనీలోని పెద్దమ్మతల్లి కార్యవర్గంను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూనె రామచందర్, ఉపాధ్యక్షుడిగా చిట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్టరాములు, కోశాధికారిగా రవి, నూనె సంపత్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ నెల 16న జరిగే పెద్దమ్మతల్లి బోనాలకు పెద్దసంఖ్యలో ముదిరాజ్‌లు హాజరు కావాలని నాయకులు నూనెరాజేశం, భూమయ్య కోరారు.

నిబంధనలు పాటించని వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పట్టణం రంగంపల్లి శివారులో లే అవుట్ నిబంధనలు పాటించ ఏర్పాటు చేసిన వెంచర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన ఉప్పు రమేష్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంచర్ పక్కనే ఉన్న ఒర్రెను ఆక్రమించుకుని కల్వర్టు నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్, జూలై 11: (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీపీవో వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యదర్శులతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశుధ్యం పనుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎంపీవో సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

కోచ్‌లకు సన్మానం

సుల్తానాబాద్ పట్టణంలో సీనియర్ క్రీడాకారులు ఇచ్చిన శిక్షణలతో ఎంతో మందికి క్రీడా భవిష్యత్తు కలిగిందని బీజేపీ జిల్లా కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం క్రీడాకారులను ప్రవీణ్ సన్మానించారు. ముస్త్యాల రవీందర్, గెల్లు మధు కర్, రవీందర్, దాసరి ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు.

మిల్లర్లకు వరం... సీఎంఆర్ ధాన్యం



సుల్తానాబాద్‌లో పట్టుబడిన ధాన్యం లారీలు

సుల్తానాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ పేరిట ప్రభుత్వం రైస్‌మిల్లర్లకు అందజేస్తున్న ధాన్యం మిల్లర్లకు వరంగా మారింది. పైసా పెట్టుబడి లేకుండా ప్రతీ మిల్లుకు రెండు నుంచి ఐదు వందల లారీల ధాన్యం ప్రభుత్వం అప్పగిస్తుంది. వంద లారీల ధాన్యం విలువ రెండు కోట్ల ముప్పై లక్షలు ఉంటుంది. అలాంటిది ఒక్కో మిల్లుకు ఐదు కోట్ల నుంచి పది కోట్ల విలువ గల ధాన్యం మిల్లర్లకు అప్పగిస్తుంది. ధాన్యాన్ని బియ్యంగా మార్చి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడానికి మిల్లర్లకు ఆరు మాసాల వరకు గడువు ఇస్తుంది. గోదాముల లభ్యత ఇతర ప్రత్యేక పరిస్థితుల్లో ఏడాది వరకు కూడా గడువు ఉంటుంది. ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రభుత్వానికి నిర్దేశిత గడువులోగా చాలా మంది మిల్లర్లు అప్పగించడం లేదు. ప్రస్తుతం ఏ మిల్లులో ఎంత నిలువలు ఉన్నాయి, ఎన్ని లారీల బియ్యం పంపించారు, ఇంకా ఎన్ని లారీల బియ్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందనే వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఏడాది, రెండేళ్ల కిందట ఇచ్చిన సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అప్పగించకున్నా చర్యలు తీసుకోలేదు. ఇందులో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారులు చూసీ చూడనట్లు ఉంటూ లబ్ధిపొంది మిల్లర్లకు సహకరిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ప్రతీ సీజన్‌లో సీఎంఆర్ దాన్యాన్ని లేదా బియ్యాన్ని అమ్ముకుంటూ ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ గుత్తేదారులుగా, ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. పలు జిల్లాలో గోదాములు నిర్మించి అవి కూడా ప్రభుత్వానికి అద్దెకు ఇస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.

సీఎంఆర్ అక్రమ దందా దశాబ్దాల తరబడి సుల్తానాబాద్ కేంద్రంగా జరుగుతుంది. తాజాగా గురువారం రాత్రి నాలుగు ధాన్యం లారీలను హైదరాబాద్‌కు చెందిన సివిల్ సప్లయిస్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు పట్టుకున్నారు. సుల్తానాబాద్ సాయి మహాలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి రైస్‌మిల్లుల నుంచి లోడింగ్ అయి బయటకు వచ్చిన ఐదు ధాన్యం లారీలు రాజీవ్ రహదారి పైకి చేరిన వెంటనే పక్కా సమాచారంతో నిఘా వేసి ఉన్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వాటిని పట్టుకున్నారు. ఈ మిల్లుల నుంచి వెళ్లిన మరో ధాన్యం లారీని కాల్వశ్రీరాంపూర్ ప్రాంతంలో పట్టుకుని అక్కడి పోలీసులకు అప్పగించారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

మంథని, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సూచించారు. ఆయన నివాసంలో మున్సిపల్ పరిధిలో పార్టీకి చెందిన ముఖ్య నేతలతో చర్చించారు. కాంగ్రెస్ పారీ నెరవేర్చని హామీలను, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు. అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరే విధంగా పని చేయాలని సూచించారు.

పార్టీ అండగా ఉంటుంది

రామగిరి, జూలై 11(ఆంధ్రజ్యోతి): మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌కు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు అన్నారు. సత్యనారాయణగౌడ్‌ను ఆయన నివాసంలో పరామర్శించారు.

రిజర్వేషన్లు అమలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

ధర్మారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి) అట్టడుగు వర్గాల పక్షాన నిలవడం, రిజర్వేషన్లు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ కొడారి అంజన్న, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్‌లు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేజన్ అమలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి శాంత కుమారి పాల్గొని నేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రూప్లానాయక్, నర్సింహులు, రవీందర్‌రెడ్డి, యశోద అజయ్‌కుమార్, గంగారెడ్డి, పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించండి



మార్కెట్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

కోల్‌సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలని, సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. శుక్రవారం వివిధ డివిజన్లలో అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీతో కలిసి పర్యటించారు. శివాజీనగర్, కూరగాయల హోల్‌సేల్ మార్కెట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాన్నారు. అడ్డగుంటపల్లి, కళ్యాణ్‌నగర్, మార్కండేయకాలనీ నాలాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కార్పొరేషన్, ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. లక్ష్మీనగర్‌లో విద్యుత్ లైన్లు మార్చే పనులను పరిశీలించారు. శాలపల్లి రోడ్డులో కలెక్టర్ ప్రత్యేక నిధులు రూ.2కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి పనులు నాణ్యతతో జరిగేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో సమీక్ష జరిపారు. నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా కేసులు నమోదు కావద్దని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. కార్పొరేషన్‌లో రెవెన్యూ వసూళ్లు పెంచాలని సూచించారు. ఈ సమీక్షలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ఈ శివ ప్రసాద్, ఈఈ రామన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, వారి ఆర్థిక పరిపుష్టికి వడ్డీలేని రుణాలు ఇస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. కదంబాపూర్, తొగర్రాయి తదితర గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొగర్రాయిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలసి భోజనం చేశారు. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కార్యాచరణకు శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన పడవద్దన్నారు. త్వరలోనే రైతులకు సన్న బియ్యం బోనస్ డబ్బులు వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో విచ్చల విడిగా మానేరు పరివాహక ప్రాంత గ్రామాలలో ఇసుకను దోపిడి చేశారన్నారు. ప్రజలకు ఉచితంగా ఇసుక పంపిణీ విధానం ప్రారంభించామని, లారీలలో తరలించే విధానాన్ని రద్దు చేశామన్నారు. ట్రాక్టర్లలో మాత్రమే ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు రవాణాకు అనుమతి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీడీఓ దివ్యదర్శన్ రావు, పన్నాల రాములు, దుగ్యాల సంతోష్ రావు, దామోదర్ రావు,సాయిరి మహేందర్ పాల్గొన్నారు

చెక్కుల పంపిణీ

పెద్దపల్లి టౌన్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పలు గ్రామాలకు చెందిన 51 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 51 లక్షల ఐదు వేల 916 రూపాయల విలువ గల చెక్కులను, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన 417 మంది లబ్ధిదారులకు 1 కోటి 83 లక్షల 52 వేల 5 వందల రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పెద్దపల్లి ఆర్ కె గార్డెన్ లో ఏర్పాటు చెందిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. తహసీల్దార్ రాజయ్య, పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదినం



రక్తదానం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

కళ్యాణ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. బండి సంజయ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం తిలక్‌నగర్ మండల శాఖ, నాయకుడు మహేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏబీవీపీలో పని చేసిన బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం హర్షనీయమన్నారు. కందుల సంధ్యారాణి, హన్మంతుగౌడ్, మచ్చ విశ్వాస్, భాస్కర్ పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్, (ఆంధ్రజ్యోతి): బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, శ్రీనివాస రావు, దిలీప్ కుమార్, పాల్గొన్నారు.

ఓదెల, (ఆంధ్రజ్యోతి): కొలనూర్‌లో బండి సంజయ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో అర్చన చేయించారు. కేక్ కట్ చేసి ఎస్సీ కాలనీ పాఠశాలలో పుస్తకాలను అందజేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఖైరున్నిసా తాజ్, సదయ్యగౌడ్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మున్సిపల్ కార్మికుల మధ్య సంజయ్ జన్మదిన వేడుకలు నిర్వహించి వారికి సానిటైజర్స్ మాస్కులు, సబ్బులు అందించారు. అనంతరం వారికి అన్నదానం చేసి భోజనం చేశారు. కందునూరి కుమార్, శ్రీగిరి సుధాకర్, కొమ్ము తిరుపతి, శంకర్, రాజేంద్రప్రసాద్‌పాల్గొన్నారు.

కమాన్‌పూర్, (ఆంధ్రజ్యోతి): బస్టాండ్‌లో కేంద్ర మంత్రి సంజయ్ కుమార్ పుట్టిన రోజులు వేడుకలు బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడేపు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాల్లో మహిళా రైతులతో కలిసి కేక్‌కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. నిర్మల, మహేందర్, వెంకటేశ్వర్లు, కిరణ్ రెడ్డి, కూస రాజు, వారిలో ఉన్నారు.

గోరింటాకు సంబరాలు

కోల్‌సిటీటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లులకు గోరింటాకు పెట్టారు. పాఠశాల డైరెక్టర్ మంజులా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి విద్యార్థుల్లో గౌరవం పెంపొందించాలనే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కళ్యాణ్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్, మీనాక్షి దంపతుల ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను నిర్వహించారు. మహిళలు ఒకే విధమైన చీరలు ధరించి గోరింటాకు నూరి పెట్టుకున్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో గోరింటాకు వేడుక నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆషాడమాసంలో మహిళలు జరుపుకునే సాంప్రదాయ వేడుక అన్నారు. వైశ్యా భవన్‌లో మహిళలు గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి పూజలు చేశారు.

పాఠశాలలో బోనాల వేడుక



బోనాలు , పోతరాజుల విన్యాసాలతో విద్యార్థులు

కోల్‌సిటీటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): రమేష్‌నగర్‌లోని వాసవ్య విద్యాలయంలో శుక్రవారం బోనాల వేడుక నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారు, పోతరాజుల వేషధారణలతో నెత్తిన బోనం పెట్టుకుని రమేష్ నగర్ సెంటర్ వరకు నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ విక్రమ్ వర్మ పాల్గొన్నారు.

యూరియా ఇవ్వకుంటే రవాణాను అడ్డుకుంటాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నరేష్

కళ్యాణ్‌నగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి కేటాయించిన యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని ఆర్ఎఫ్‌సీఎల్ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు అంబటి నరేష్ హెచ్చరించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి ఆర్ఎఫ్‌సీఎల్ యూరియా కీలకంగా మారిందని, గత ఏడాది 11.94లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేసి అందులో 4.68లక్షల మెట్రిక్ టన్నులు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిందని, ఇప్పుడు కేవలం 70వేల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవసరాలకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు యూరియాను తరలించడం సరైంది కాదన్నారు. స్థానికులతో కాకుండా బీహార్, బెంగాలి కార్మికులతో లోడింగ్ చేయిస్తున్నారన్నారు. రాష్ట్రానికి కేటాయించిన కోటా ఇవ్వకపోతే యూరియా ఉత్పత్తిని నిలిపివేస్తామని, ఇక్కడి నుంచి రేకుల ద్వారా, లారీల ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళుతున్న యూరియా లారీలను స్తంభింప చేస్తామన్నారు. ఆడెపు రమేష్, ఎండీ అఫ్జల్, ఆకుల అనీల్, మేకల శ్రీను, రావుల సురేష్, మర్రి శ్రావణ్, కరుణాకర్, కృష్ణానాయక్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ పంటలను సాగు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

ముత్తారం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉద్యాన, ఆయిల్‌పామ్ పంటల సాగుదిశగా రైతులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ జిల్లా ప్రత్యేకాధికారి టి.శేఖర్ పేర్కొన్నారు. మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం, ఓడేడు, కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామాలలో కూరగాయలు, ఆయిల్‌పామ్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయిల్‌పామ్ సాగుచేసి ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంటలో అంతర పంటగా కూరగాయలు, పూలతోటలను సాగుచేసి అదనపు ఆదాయం పొంద వచ్చన్నారు. అడవిశ్రీరాంపూర్ 3సంవత్సరాల క్రితం నాటిన కళ్యాణపు రామయల్లు, నంసాని సమ్మయ్య తోటలు కోతకు రాగా పరిశీలించారు. కమాన్‌పూర్ మండలంలోని గుర్రాల రాజయ్య, గరిగంటి రాజేష్, పెండ్యాల ఓదెలు, రవి ఆయిల్‌పామ్ పంటలో అంతరపంటగా కూరగాయల పంటలను, శాశ్వత పందిర్ల నిర్మాణంపై సాగుచేసే ఉద్యాన పంటలను పరిశీలించారు. ఎంఐడీహెచ్ స్కీం ద్వారా పండ్లతోటలు, కూరగాయల పంటలకు రాయితీ, బిందు సేద్యం పరికరాలపైన 90శాతం రాయితీ అందేలా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని సూచించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి సీ.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాయితీ ఇస్తామని, రైతులు ఆయిల్‌పామ్ పంటను సాగుచేయాలనిసూచించారు. ఉద్యానవన అధికారి జ్యోతి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, అనిల్, రైతులు రాజేశ్వర్‌రావు, సమ్మయ్య, దేవేందర్ పాల్గొన్నారు.



నర్సరీని సందర్శించిన విద్యార్థులు

గోదావరిఖని, జూలై 11(ఆంధ్రజ్యోతి): గోదావరిఖనికి చెందిన రెయిన్‌బో పాఠశాలకు చెందిన 100మంది విద్యార్థులు శుక్రవారం ఆర్జీ-1 ఏరియా నర్సరీని సందర్శించారు. అడ్వైజరీ ఫారెస్ట్ ఎన్‌సీ పర్గెన్, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌లు విద్యార్థులకు మొక్కల విశిష్టతపై వివరించారు. మొక్కల వలన జీవవరణం, పర్యావరణానికి గల ఉపయోగాన్ని, మొక్కలను పెంచుటకు అవసరమైన విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.

అడ్వైజరీ ఫారెస్ట్, జీఎంలు ఓసీపీ-5 డంపును పరిశీలించారు. డంపుపై ఇదివరకే నాటిన మొక్కలను పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా డంపుపై నాటుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ కోసం సింగరేణి ద్వారా విరివిగా మొక్కలను నాటటం ఒక గొప్ప విషయమని అన్నారు. డీజీఎం(ఫారెస్ట్) బానోతు కర్ణ, రెయిన్ బో స్కూల్ కరస్పాండెంట్ అమరేందర్ పాల్గొన్నారు.

ప్రమాదరహిత ఉత్పత్తికి ప్రతీ ఒక్కరు పాటుపడాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఎంఎస్ నాగేశ్వర్‌రావు

రామగిరి, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రమాదరహిత ఉత్పత్తికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని డీఎంఎస్ నాగేశ్వర్‌రావు సూచించారు. సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఏ డివి జన్‌ల పరిధిలోని సెంటినరీకాలనీ సిఎస్‌సివోఏ క్లబ్‌లో శుక్రవారం సింగరేణి డైరెక్టర్ ఎల్.వి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన 19వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఓసిపి-2 ప్రాజెక్టు ఆఫీసర్ సిహెచ్. వెంకటరమణ గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాల పై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఏరి యాతోపాటు సింగరేణి వ్యాప్తంగా కొన్ని సంవత్సరా లుగా జరిగిన వివిధ ప్రమాదాల గణాంకాలు తెలిపారు. ఏరియాలో ప్రమాదాలకు నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏరియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల్లో రక్షణ పరమైన చర్య లను వివరించారు. డిడియంయస్(మైనింగ్) ప్రేమ్‌కుమార్, డిడియంయెస్(ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ, డిడిఎంఎస్(మెకానికల్) దిలీప్‌కుమార్, అధికారులు అనికేత్‌సింగ్, శేఖర్‌బాబు, బండి సత్యనారయణ, రామ్మోహన్, రాజశేఖర్, ప్రవీణ్, పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఏరియాను సందర్శించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 11(ఆంధ్రజ్యోతి): సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్‌రాజ్ శుక్రవారం ఆర్జీ-2 ఏరియాను సందర్శించారు. జీఎం బండి వెంకటయ్యతో చీఫ్ మెడికల్ ఆఫీసర్ సమావేశమయ్యారు. ఉద్యోగుల వైద్య సేవలకు సంబంధించిన అంశాలపై జీఎంతో చర్చించారు. సెక్టార్-3 డిస్పెన్సరీలో వైద్య సేవలు, సదుపాయాలు, వైద్య సిబ్బంది విషయాలపై చర్చించారు. అఫీషియేటింగ్ ఎస్వోటూ జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం ఐఈ మురళీకృష్ణ, మెడికల్ సూపరెండెంట్ డా. మహిపాల్, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర పాల్గొన్నారు.

సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, జూలై 11(ఆంధ్రజ్యోతి): సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై హత్యానేరం కేసు పెట్టి జైలుకు పంపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని శ్రామిక భవన్‌లో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిన ప్రమాదంలో 52మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, మరో 34మంది వివిధ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని, 8మంది కార్మికుల శవాలు కూడా దొరకలేదన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించి, ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వారికి మెరుగైన వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు ఎన్ బిక్షపతి, డీ కొమరయ్య, సహాయ కార్యదర్శులు జీ జ్యోతి, ఎం రామాచారి, సీహెచ్ అరవింద్, సీపెల్లి రవీందర్ పాల్గొన్నారు.